News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :104 | ఖమ్మం | శనివారం, జూన్ 1, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఎండ @ 47.1 డిగ్రీలు..

### తెలంగాణ వ్యాప్తంగా మండిన సూరీడు

- 20 చోట్ల 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు
- వడదెబ్బకు గురై 11 మంది మృతి
- నేడు, రేపు రాష్ట్రానికి వర్ష సూచన
- మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం

వివరాలు 2లో..



## కేసీఆర్ చేసింది దేశ ద్రోహం



- టెలిగ్రాఫ్ యాక్ట్ కు వ్యతిరేకంగా ఫోన్ల ట్యాపింగ్
- దేశ రక్షణ కోసం వాడాల్సిన వ్యవస్థను నిర్వీర్యం చేశారు
- బీజేపీ నేత బీఎల్ సంతోష్ కు బురద అంటించే ప్రయత్నం
- పోలీసు వ్యవస్థను బిడ్డ కోసం జేబు సంస్థలా వాడారు
- సీఎం రేవంత్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- టెన్ జన్ పథ్ ఒత్తిడా..? రహస్య ఒప్పందమేదైనా ఉందా?
- ప్రజాక్షేత్రంలో కొట్లాడుతం.. న్యాయ పోరాటం చేస్తాం
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో బీజేపీ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్?

సీకే న్యూస్ హైదరాబాద్ : పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పోలీసు వ్యవస్థను తన జేబు సంస్థలా వాడుకున్నారని, టెలిగ్రాఫ్ యాక్టుకు భిన్నంగా విదేశాల నుంచి పరిక రాలు తీసుకొచ్చి ప్రతిపక్ష నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని, ఇది ముమ్మాటికీ దేశ ద్రోహమేనని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్? ఆరోపించారు. ఇందిరా పార్క్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ..మూడు ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎలక్షన్ల టైంలో బీజేపీని కట్టడి చేసేందుకు, ఆర్థిక మూలా ల ను దెబ్బతీసేందుకు కేసీఆర్ పోలీసు వ్యవస్థను వినియోగించుకున్నార అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన అధికారుల కన్ఫెషన్ స్టేట్ మెంట్లు చూస్తుంటే ది మ్మ తిరిగే

వివరాలు 2లో..

# వేడుకలకు రండి..!

- కేసీఆర్‌కు సీఎం రేవంత్ ఆహ్వానం, ప్రత్యేక లేఖ సానుకూలంగా స్పందించిన
- బీఆర్ఎస్ అధినేత! కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం, ప్రత్యేక లేఖ
- మాజీ సీఎంకు ఆహ్వాన పత్రిక స్వయంగా ఇచ్చిన ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్
- సానుకూలంగా స్పందించిన బీఆర్ఎస్ అధినేత!.. వేడుకల ఏర్పాట్లపై ఆరా



సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణ ఏర్పాటులో భాగస్వాములందరినీ(స్టేక్ హోల్డర్స్) రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌నూ కూడా వేడుకలకు ఆహ్వానించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేసిన ఆహ్వాన పత్రిక, ప్రత్యేక లేఖను అందించింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(ప్రోటోకాల్ శాఖ) హర్కార వేణుగోపాల్ సీఎం రేవంత్ రెడ్డి తరఫున ఆహ్వాన పత్రాన్ని కేసీఆర్‌కు శుక్రవారం స్వయంగా అందజేశారు. హర్కార వేణుగోపాల్, ప్రొటోకాల్ శాఖ డైరెక్టర్ అర్విందర్‌సింగ్, డిప్యూటీ డైరెక్టర్ బేగ్.. హైదరాబాద్, నందిహిల్స్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయన్ను వేడుకలకు ఆహ్వానించారు.

ఉదయం పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే వేడుకకు, సాయంత్రం ట్యాంక్ బండ్ వద్ద తలపెట్టిన కార్యక్రమానికి హాజరు కావాలని ముఖ్యమంత్రి తరఫున కేసీఆర్‌ను ఆహ్వానించారు. ఈ ఆహ్వాన పత్రాన్ని, సీఎం పంపిన సందేశాన్ని కేసీఆర్ స్వీకరించారు. దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న తీరు, ఏర్పాట్ల వివరాలను కేసీఆర్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన హర్కార వేణుగోపాల్.. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను కేసీఆర్‌ను ఆహ్వానించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆహ్వానానికి కేసీఆర్ సానుకూలంగా స్పందించారని వెల్లడించారు.

**రాష్ట్ర ఆవిర్భావంలో భాగస్వాములందరికీ ఆహ్వానం**

కేసీఆర్‌తో సహా రాష్ట్ర ఆవిర్భావంలో భాగస్వాములందరినీ రాష్ట్ర ప్రభుత్వం వేడుకలకు ఆహ్వానిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావంలో తమ వంతు పాత్ర పోషించిన రాజకీయ పార్టీలను, 1969 ఉద్యమకారులు, మలి దశ ఉద్యమకారులను ఆహ్వానించింది.

అలాగే, 650 మంది అమరవీరుల కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తోంది. రాష్ట్రంలోని అన్ని పార్టీల అధినేతలనూ ఆహ్వానిస్తుంది. అందరి భాగస్వామ్యంతోనే ప్రత్యేక తెలంగాణ కల సాకారమైందనే సంకేతం ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని ఉద్యమకారులు, భాగస్వామ్య పార్టీల సమక్షంలో ప్రభుత్వం సన్మానించనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక గ్రూపు మహిళలనూ ఆహ్వానించింది. స్వయం సహాయక సంఘాలకు చెందిన సుమారు 12 వేల మంది ఈ వేడుకకు హాజరు కానున్నారు.

## 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సు..



### విదేశీ శాస్త్రవేత్తల రాక: మంత్రి తుమ్మల

సీకే న్యూస్ హైదరాబాద్ : ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హొటల్‌లో ప్రపంచ వరి సదస్సును నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను

వివరాలు 2లో..

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాం




సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జూన్ 2న ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు

వివరాలు 2లో..

## ఎగ్జిట్ పోల్స్‌పై ఈసీ కీలక ఆదేశాలు




- నేడు సాయంత్రం 6.30 గంటల తర్వాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలన్న ఈసీ
- ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాలని స్పష్టీకరణ
- లోక్ సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు, 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు

వివరాలు 2లో..

## సజ్జలపై క్రిమినల్ కేసు

### కౌంటింగ్ ఏజెంట్లను రెచ్చగొట్టారంటూ టీడీపీ ఫిర్యాదు
### తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదు



సీకే న్యూస్ హైదరాబాద్ : కౌంటింగ్ ఏజెంట్లను రెచ్చగొట్టే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన అభియోగంపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. నిబంధనలు పాటించే వారు కౌంటింగ్ ఏజెంట్లుగా అవసరం లేదని ఇటీవల సజ్జల చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేత దేవినేని ఉమ, న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ ఈ నెల 30న తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం తాడేపల్లి సీఐ కల్యాణ్‌రాజు... సజ్జల రామకృష్ణారెడ్డిపై ఐపీసీలోని 153, 505(2), 125 సెక్షన్లతో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## గొర్రెల స్కాంలో మరో ఇద్దరు అధికారుల అరెస్ట్



సీకే న్యూస్ హైదరాబాద్ : గొర్రెల స్కాం లో దూకుడు పెంచారు ఏసీబీ అధికారులు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సీఈఓ సబావత్ రాంచందర్ ను

వివరాలు 2లో..

## మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా చూపి అప్పులు తెచ్చారు

- రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన బీజేపీ బృందం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలు కోరుతూ గవర్నర్ కు వినతి
- గవర్నర్ తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన పురందేశ్వరి

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ : ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి ఈ రోజు రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనం తరం ఆమె మీడియాతో మాట్లాడు తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలు కోరుతూ... గవర్నర్ కు 13 అంశాల తో వినతిపత్రం అందించినట్టు వెల్లడించారు.

# కేసీఆర్ చేసింది దేశ ద్రోహం

- మొదటి పేజీ తరువాయి
నిజాలు బయటికి వస్తున్నాయని అన్నారు. విధిలేని పరిస్థితిలో పెద్దాయని చెబితేనే చేశామని నేరాన్ని అంగీకరించారని అన్నారు. అక్రమంగా దోచుకున్న సొమ్మును దాచుకునేందుకు, బిడ్డను లిక్కర్ స్కాం కేసు నుంచి బయటికి తీసుకొచ్చేందుకు ఫోన్లు ట్యాపింగ్ చేశారని అన్నారు. ఈ వ్యవహా రం లో కీలక సూత్రధారి అయిన ప్రభాకర్ రావు అమెరికాలో దాక్కున్నారని,సీఎం రేవంత్ రెడ్డి ఆయనను రప్పించి అసలు దోషులను బయటికి తీసుకు రావా లని లక్ష్మణ్? డిమాండ్ చేశారు.

దేశ రక్షణ కోసం వినియోగించాల్సిన వ్యవస్థను దుర్వినియోగం చేసిన అప్పటి సీఎం కేసీఆర్ పై టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలన్నారు. ఇదే అదనుగా పోలీసులు సైతం రెచ్చిపోయారని, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, పార్టీలకు సాయం చేసే వారిని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. గులాబీ పార్టీకి ఎలక్టోరల్ బాండ్లను సైతం సమకూర్చారని అన్నారు.

**దాచుకున్న సొమ్మును కక్కించండి**

కేసీఆర్ అక్రమంగా సంపాదించి దాచుకున్న సొమ్మును కక్కిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, ఇప్పుడు కక్కించాలని డిమాండ్ చేశారు. తమ వ్యవహారం బయటపడకుండా ఉండేందుకు హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, అందులో కీలకమైన ఉగ్రవాదుల సమాచతీజూారం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశం ఉగ్రవాదుల దాడులకు బలైపోయినా పరవాలేదు కానీ తమ కుటుంబం సేఫ్ గా ఉండాలనే ధోరణితోనే కేసీఆర్ ఉన్నారని అన్నారు.

ఫోన్ల ట్యాపింగ్ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డే స్వయంగా బాధితుడని, ఆయనను బిడ్డ పెండ్లి సమయంలో అరెస్టు చేశారని లక్ష్మణ్? గుర్తు చేశారు. స్వయంగా బాధితుడైన రేవంత్ రెడ్డి కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టెన్ జనపథ్ ఒత్తిడి మేరకా.. కేసీఆర్ తో ఏదైనా రహస్యం ఒప్పందం జరిగిందా..? అనే అనుమానాలున్నాయని అన్నారు.

**బీఎల్ సంతోష్ కు బురద పూస్తారా..?**

కేసీఆర్ తన బిడ్డ కవితను లిక్కర్ స్కాం కేసు నుంచి విముక్తురాలిని చేసేందుకు పెద్ద స్కెచ్ వేసినట్టు నిందితుల కన్ఫెషన్ స్టేట్ మెంట్లను బట్టి అర్థమవుతోందని అ న్నారు. ఆపరేషన్ ఫాం హౌస్ వ్యవహారం నడిపి.. బీఎల్ సంతోష్ ను ఇరికించే ప్రయత్నం చేశారని దిమ్మతిరిగే నిజం బయటపడిందన్నారు. బీఎల్ సంతోష్ మచ్చ లేని నాయకుడని, దేశం కోసం ధర్మం కోసం జీవితాన్ని ధార పోశారని చెప్పారు. ఒక ప్రచారక్ గా కొనసాగే వ్యక్తిపై కుట్రలు చేసి ఎమ్మెల్యేల కొనుగోలు కేసును తెరపైకి తెచ్చారని అన్నారు. దేవుడు ధర్మం వైపు ఉన్నందునే బీజేపీ జాతీయ నాయకు లను ఆదుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని లక్ష్మణ్? డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని ప్రతి పల్లెకూ తీసుకెళ్లి ప్రజాక్షేత్రంలో కొట్లాడు తామని, అటు న్యాయ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

# ఎండ @ 47.1 డిగ్రీలు..

రాష్ట్రంలో రోహిణి కార్తె ప్రభావం కనిపిస్తోంది. సూర్యుడి భగభగలతో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం, వేడి గాలులు వీస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రాష్ట్రంలోని 20 ప్రాంతాల్లో శుక్రవారం 46 డిగ్రీలకు పైబడి గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం రాష్ట్రంలోనే అత్యధికంగా మంచిర్యాల జిల్లా భీమారం, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 47.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో, భద్రాద్రి కొత్తగూడెంలో 46.9, నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం, ఖమ్మం జిల్లాలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. పాతమంచిర్యాలలో 46.7, పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.6, మంచిర్యాల జిల్లా హాజీపూర్‌లో 46.5, జగిత్యాల జిల్లా నేరెళ్లలో 46.4, సూర్యాపేట జిల్లా కోదాడలో 46.4డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే, నల్లగొండ జిల్లా దామచర్లలో 46.3, కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో 46 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇక, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనే అత్యధికంగా మలక్‌పేట ప్రాంతంలో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

**వడదెబ్బకు 11 మంది మృత్యువాత**

వడదెబ్బకు గురై రాష్ట్రంలో శుక్రవారం 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేటకు చెందిన పల్లకొండ ఐలయ్య(75),ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేటకు చెందిన దామెర రాంబాబు(50) అనే ప్రైవేట్ ఎలక్ట్రీషియన్, నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన కర్రి రాజు (40), గుర్రంపోడుకు చెందిన రేపాక ముత్తమ్మ(64), మునుగోడు మండలం ఊకొండికి చెందిన కమ్మాలపల్లి మమత(30), వడదెబ్బకు గురై మరణించారు. ధాన్యం విక్రయించేందుకు ఐదు రోజులుగా ఐకేపీ కేంద్రం వద్దే ఉంటున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్షీపూర్‌కు చెందిన మల్లీ కల్పన(24) వడదెబ్బకు గురై మరణించింది. పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌లోని సిమెంట్ పరిశ్రమలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన జాకీర్ హుస్సేన్(60) కరీంనగర్ జిల్లా చొప్పదండికి సిమెంట్ లోడు తీసుకెళ్లి వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయాడు. కరీంనగర్ జిల్లా వీణవంకకు చెందిన కళ్యాణం రామక్క (75). పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌కు చెందిన ఈదునూరి కిషోర్(34), మంచిర్యాల జిల్లా కాసిపేటకు చెందిన దుర్గం భీమయ్య (55), ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని నాగోబా తండాకు చెందిన ఆత్రం లింబారావు(23) శుక్రవారం మరణించారు.

**నేడు, రేపు పలు ప్రాంతాల్లో వర్షాలు**

భానుడి భగభగలతో రెండ్రోజులుగా అల్లాడిపోతున్న ప్రజలకు చల్లని కబురు. శనివారం నుంచి ఎండల తీవ్రత కాస్త తగ్గనుంది. శని, ఆదివారాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల్లోపే నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇక నైరుతి రుతుపవనాలు శనివారం కేరళలోని మిగిలిన ప్రాంతాలు, తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

# 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సు..

- మొదటి పేజీ తరువాయి
మంత్రికి అంతర్జాతీయ పంటల సంస్థ(కాలిఫోర్నియా, అమెరికా) డైరెక్టర్ మెర్సిడెజ్ జోన్స్‌తో పాటు స్థానిక నిర్వాహకులు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యలు శుక్రవారం వివరించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. ఈ సదస్సుకు దాదాపు 150 మంది విదేశీ వరి ధాన్యం ఎగుమతిదారులు, దిగుమతిదారులతో పాటు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ(ఫిలిప్పీన్స్) నుండి ప్రముఖ వరి శాస్త్రవేత్తలు రానున్నారని తెలిపారు.అలాగే ఇతర రాష్ట్రాల నుండి 150 మంది వరి ఎగుమతిదారులు, వరి విత్తన కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు వస్తారని, రాష్ట్రంలోని 30 మంది అభ్యుదయ రైతులు, 30 మంది రైస్ మిల్లర్లు కూడా పాల్గొంటారని తెలిపారు. దేశీయ వరి ఎగుమతిదారులు, విదేశీ దిగుమతి దారులతో నేరుగా సంప్రదింపులు చేసుకునే అవకాశం ఉంటుందని, శాస్త్రవేత్తల ద్వారా విత్తనోత్పత్తిలో అందుబాటులో ఉన్న అధునాతన పరిజ్ఞానాన్ని తెలుసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కాగా, విత్తనాల సరఫరాపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఆరాతీశారు. సెక్రటేరియట్ నుంచి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## కవితను తప్పించేందుకే బీఎల్ సంతోష్‌పై కేసీఆర్ ప్రభుత్వం కేసులు పెట్టింది: బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**తానూ ఫోన్ ట్యాపింగ్ బాధితుడినే అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శ**

**కాంగ్రెస్ పార్టీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారా? అని ప్రశ్న**

**రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోకూడదంటే ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని సలహా**



గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ పార్టీ నేత బీఎల్ సంతోష్‌పై కేసీఆర్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని... కవితను మద్యం కేసు నుంచి తప్పించేందుకే ఆయనపై కేసులు పెట్టారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ నేతలు ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... తాను కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడినే అని ఎన్నికల సమయంలో చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు దర్యాప్తునకు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు.

ఎన్నికలకు ముందు కేసీఆర్ అవినీతిపై కూడా రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కేసుల్లోనూ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారా? అని ప్రశ్నించారు. ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ తన హయాంలో నిఘా వ్యవస్థను దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఉపఎన్నికల్లో ఓటర్లను కొనుగోలు చేసేందుకు, ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు ఫోన్ ట్యాపింగ్‌ను ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. టెలికం రెగ్యులేటరీ చట్టానికి భిన్నంగా, కేంద్రం అనుమతి లేకుండా గత ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ సహా వివిధ అక్రమ కేసుల్లో దోషులకు శిక్ష పడేవరకు బీజేపీ రాజకీయ, న్యాయ పోరాటం చేస్తుందన్నారు.తెలంగాణ చరిత్రలో రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండాలంటే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం, ధరణి అవినీతిపై కూడా కాంగ్రెస్ ఇప్పుడు మాట్లాడటం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా రూ.500 బోనస్, రుణమాఫీ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణలో మెజార్టీ లోక్ సభ స్థానాలు బీజేపీయే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా చూపి అప్పులు తెచ్చారు

- మొదటి పేజీ తరువాయి
కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అడ్డగోలుగా అప్పులు తెచ్చారని పురందేశ్వరి వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకం కింద వచ్చిన నిధులను దారిమళ్లించారని అన్నారు. గ్రామాల్లో పనులు చేసిన సర్పంచ్ లకు బిల్లులు చెల్లించలేదని తెలిపారు.

ఆఖరికి, మద్యం అమ్మకాలపై భవిష్యత్ లో వచ్చే ఆదాయాన్ని కూడా చూపి అప్పులు చేశారని పురందేశ్వరి ఆరోపించారు. కార్పొరేషన్ల వారీగా చేసిన అప్పులు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లు వివరాలు తెలిపేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్ ను కోరామని వెల్లడించారు.

## బాధ్యతలు స్వీకరించిన ఏబీ వెంకటేశ్వరరావు

ఏపీ స్టేషనరీ అండ్ ప్రింటింగ్ శాఖ డీజీగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు విజయవాడలో బాధ్యతలు స్వీకరించారు. ప్రింటింగ్ అండ్ స్టేషనరీ డీజీగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం కొద్దిసేపటి క్రితమే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఈ ఉదయం ఆయనపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం ఆ తర్వాత కాసేపటికే పోస్టింగ్ ఇచ్చింది. కాగా, తాజాగా బాధ్యతలు చేపట్టిన ఏబీవీ కొన్ని గంటల్లోనే పదవీ విరమణ చేయనున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏబీ వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. బాధ్యతలు స్వీకరించిన రోజే పదవీ విరమణ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. 'ప్రస్తుతానికి ఇంతవరకే మాట్లాడగలను. ప్రభుత్వ ఉద్యోగిగా వివాదాస్పద అంశాలు మాట్లాడలేను. ఇన్నాళ్లు తోడుగా ఉండి ధైర్యం చెప్పిన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని అన్నారు.

## ఎగ్జిట్ పోల్స్‌పై ఈసీ కీలక ఆదేశాలు

నేడు లోక్ సభ ఎన్నికల తుది దశ పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత రానున్న ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. నేడు సాయంత్రం నిర్ణీత సమయం కంటే ముందు ఫలితాలను ఇవ్వకూడదని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. నేడుసాయంత్రం 6.30 గంటల తర్వాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలని తెలిపింది. ప్రజాప్రాతినిథ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాలని పేర్కొంది. లోక్ సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, అలాగే దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. రేపటి వరకు ఎగ్జిట్ పోల్ ఫలితాలను ఈసీ బ్యాన్ చేసింది. పూర్తిస్థాయిలో పోలింగ్ ముగిసిన తర్వాతే అంచనాలు వెల్లడించాలని పేర్కొంది.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి
సీఎస్ శాంతికుమారి. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలవుతున్న సంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. జూన్ 2న ఉదయం 9 గంటల నుండి అవతరణ దినోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయని చెప్పారు. జూన్ 2 సాయంత్రం ట్యాంక్ బండ్ పై తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించి అనేక స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ అవతరణ వేడుకల్లో పాల్గొనడంతో పాటు ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేందుకు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జూన్ 2న సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

## గొర్రెల స్కాంలో మరో ఇద్దరు అధికారుల అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి
అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు అప్పటి మంత్రికి ఓఎస్డీగా పనిచేసిన కళ్యాణ్ కుమార్ ను అదుపులోకి తీసుకు న్నారు. అనంతరం వీరిద్దరినీ కోర్టులో హాజరుపరిచారు ఏసీబీ అధికారులు. గొర్రెలను కొనుగోలు చేయకుండానే నకిలీ పత్రాలు సృష్టించి వాటిని పశు సంవర్ధక శాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి అవినీతికి పాల్పడ్డట్టు ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఇలా మొత్తం 2కోట్ల 10లక్షల రూపాయల దాకా ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టడంలో రాంచందర్ తో పాటు కళ్యాణ్ కుమార్ ఇద్దరు అధికారులు కీలకపాత్ర పోషించారని ఏసీబీ అధికారులు గుర్తించారు.

## గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయండి

టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించే గ్రూప్-1 పరీక్ష వాయిదా వేయాలని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. జూన్ 9వ తారీఖున జరగబోయే గ్రూప్-1 ఎగ్జామ్‌ను కనీసం ఒక నెల అయినా వాయిదా వేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా టీఎస్‌పీఎస్‌సీకి విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే అదే రోజు కేంద్ర ప్రభుత్వ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఇన్‌స్పెక్టర్ ఎగ్జామ్ కూడా ఉంది. దానికి చాలా మంది తెలంగాణ నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాగే చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు (రెవెన్యూ, పోలీసు) గత నాలుగు నెలల నుండి ఎన్నికల నిర్వహణలో తలమునకలైనందు వల్ల వాళ్లకు బాగా ప్రిపేర్ అయ్యే అవకాశం దొరకలేదు. కాబట్టి వాళ్లకు ఒక నెలైనా సమయం ఇస్తే.. కనీసం లాస్ ఆఫ్ పే సెలవు మీద చదువుకుని పరీక్షకు హాజరవుతారని తెలిపారు. ఈ విషయంలో సాధ్యాసాధ్యాలు పరిశీలించి గత ఎనిమిదేళ్లుగా గ్రూప్-1 కోసం ఎదురుచూస్తున్న అందరు నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని బోర్డును కోరారు.

అలాగే అన్ని జాగ్రత్తలు తీసుకొని పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున ఆయన అభ్యర్థించారు. అదే విధంగా ఏఈఈ పరీక్ష రాసిన అభ్యర్థులు ఎంతో కాలంగా నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి వెంటనే న్యాయం చేయాలని ప్రవీణ్ కుమార్ కోరారు.

# విత్తనాల షాపులను తనిఖీ చేస్తున్న చేగుంట వ్యవసాయ అధికారులు



**చేగుంట మే 31( సి.కె న్యూస్ )**చేగుంట మండల పట్టణ కేంద్రంలో శుక్రవారం నాడు మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ . చేగుంట లోని అన్ని శ్రీ లక్ష్మీ గణపతి ట్రేడర్స్ ఎరువులు, విత్తనాలు ,పురుగు మందులు షాపును తనిఖీ చేశారు . రైతుల కు విత్తనాలు కానీ పురుగు మందులు, కానీ ఎరువులు తీసుకున్నా రసీదు తప్పకుండా ఇవ్వాలని షాప్ యజమానికి. సూచించారు.

# శ్రీకృష్ణ గోశాల గోవులకు వరిగడ్డి అందజేత

- గడ్డి దానం చేసిన వారు సంద విజయ్ %హ/శీ% సీతారాములు. బైరమోని గణేష్ ఏల్ జెండా అరుణ్ రాయికల్
- గో సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి
- 6వ వార్డు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్




**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్( సి.కె న్యూస్ )** మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలో గోవులకు సంరక్షణ కోసం ఈ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ లతా శ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఒక రెండు ట్రాక్టర్ వరిగడ్డి లోడు ,అందజేసే ఔదార్యం చాటుకున్నారు. అదేవిధంగా గో రక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. నా వంతుగా ఎల్లప్పుడూ దేవాలయం కు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల ముందు అంగవైకల్యం అడ్డు రాదు

- జంతు శాస్త్ర విభాగంలో పూజల శివకృష్ణ కి డాక్టరేట్


OFFICE OF THE CONTROLLER OF EXAMINATIONS
KAKATIYA UNIVERSITY
WARANGAL - 506 009 (TELANGANA)
(Accredited with A+ Grade by NAAC)

No. 237 /Ph.D./E1/KU/2024 Date: 16-05-2024

PRESS NOTE

Mr/Ms. Pujala Shivakrishna, Research Scholar in Zoology, Kakatiya University, Warangal, who has presented the thesis entitled "IN VITRO AND IN SILICO HYPOGLYCEMIC EFFECT OF PHYTOCHEMICALS ISOLATED FROM THE LEAVES OF COSTUS IGNEUS" has been declared qualified for the Degree of Doctor of Philosophy (Ph.D) in Zoology of Kakatiya University.

"By Order"
CONTROLLER OF EXAMINATIONS

Copy forwarded for information to:
1. The Registrar, Kakatiya University, Warangal.
2. The Secretary, University Grants Commission, New Delhi-110 002.
3. The Editor, University News, A.I.U., 16 Kotla Marg, New Delhi-110 002.
4. The Dean, Faculty of Sciences, KU, Warangal.
5. The Coordinating Officer, U.G.C. Unit, Kakatiya University, Warangal.
6. The Principal, University College , K.U.Wgl.
7. The Chairperson, Board of Studies in Zoology, K.U., Wgl.
8. The Head, Department of Zoology, KU, Wgl.
9. The EXAMINER.
10. Dr. Estari Mamidala (Supervisor), Dept. of Zoology, KU, Wgl.
11. The Nodal Officer, Kakatiya University, Warangal.
12. The Member-in-Charge, University Library, Kakatiya University, Warangal.
13. The Deputy Registrar (Admn.), Kakatiya University, Warangal.
14. The Public Relations Officer, Kakatiya University, Warangal.
15. The Secretary to Vice-Chancellor, Kakatiya University, Warangal.
16. The Documentation Section (E5), Examination Branch, KU, Warangal.
17. The Person concerned (Pujala Shivakrishna S/D/o. Pujala Swamy).
(4414)

**( సి.కె న్యూస్ )** కాకతీయ విశ్వవిద్యాలయంలో జంతు శాస్త్ర విభాగనికి చెందిన పూజల శివకృష్ణ కు డాక్టరేట్ ప్రకటించినట్టు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహ చారి తెలిపారు. ఖమ్మం జిల్లా కా మేపల్లి గ్రామానికి చెందిన శివకృష్ణ పుట్టుకతోనే అంగవైకల్యం కలిగి ఉండటంతో అనేక ఇబ్బందులు పడ్డారు,అయినప్పటికీ కుంగిపోకుండా చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదివి అంగవైకల్యాన్నీ సైతం జయించి డాక్టరేట్ పట్టా సాధించాడు, ఆచార్యులు డాక్టర్ ఇస్తారి మామిడాల పర్యవేక్షణలో "ఇన్ విట్రో అండ్ ఇన్ సిలికో హైపోగ్లిసెమిక్ ఎఫెక్ట్ ఆఫ్ ఫైటో కెమికల్స్ ఐసోలాటెడ్ ఫ్రొమ్ ది లీవ్స్ అఫ్ కాస్ట్యూస్ ఇగ్నేయస్"అనే అంశంపై అంతర్జాతీయ స్థాయిలో పబ్లికేషన్స్ చేశారు,డాక్టరేట్ సాధించిన పూజల శివకృష్ణ ని ఈ సందర్భంగా పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, తోటి పరిశో ధకులు, స్నేహితులు గ్రామస్థులు అభినందించారు.


# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 31,**పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్సై సదయ్య,హెడ్ కానిస్టేబుల్ రామన్న ను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ, డీసిఆర్బీ నందు ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న సద్దయ్య మరియు కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయం నందు రైటర్ గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామన్న ఈ రోజుతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతి ఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,సభ్యులు శ్రీనివాసరావు, జానీ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్ కాలనీ యస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ జగన్ కి పదోన్నతి.

- శుభాకాంక్షలు తెలిపిన ఏలూరి రాజేష్ కుమార్, కూసుమంచి రాజేష్.
- నీతి నిజాయితీగా పని చేయడమే నా ధ్యేయం:
- మేనేజర్ బాదవత్ జగన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,**కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ యస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ బాదావత్ జగన్ పదోన్నతి పొందారు (ప్రమోషన్) ఇట్టి విషయం తెలిసి ఏలూరి రాజేష్ కుమార్,కూసుమంచి రాజేశ్ లు జగన్ నీ ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు, కార్యక్రమములో రాజేష్ మాట్లాడుతూ నీతి నిజాయితీలకు నిలువెత్తురూపం, స్నేహశీలీ, సేవతత్పరుడు, మృదు స్వభావి,అనుకుంటే సాధించలేనిది ఏమి ఉండదు అని పట్టుదలతో ముందుకు వెళ్ళే దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి జగన్,కష్టమర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మృదువైన శైలి తో వారి సమస్యలు పరిష్కరించి పలువురితో శభాష్ అనిపించుకున్న వ్యక్తి జగన్,ప్రమోషన్ రావడం చాలా సంతోషంగా ఉంది మీరు ఇలాంటి పదోన్నతులు అనేకం అదిరోష్టించలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని రాజేష్ కోరారు. కార్యక్రమము లో జగన్ మాట్లాడుతూ నీతి నిజాయితీగా పని చేయడమే నా ధ్యేయం, నిను ఉన్న సిట్ లో చాలా ప్రేజర్స్ వచ్చేవి కానీ నిను ఎప్పుడు కూడా ప్రలోభాలకు లొంగలేదు, నా సొంత స్వలాభం ఏ రోజు ఆశించకుండా ఫైల్ కరెక్ట్ గా ఉంటే చేసేవారం ఏమైనా అవకతవకలు ఉండి ప్రెజర్స్ ఉంటే మొహమాటం లేకుండా కాదు అని చెప్పే స్వభావం నాది, నాకు ఒక్కటే ధ్యేయం నిను నా డ్యూటీ చేస్తున్నప్పుడు నా పని నిను ఎంత నిజాయితీ గా చేస్తున్న అనేదే ముఖ్యం, కస్టమర్లకు ఏటువంటి సమస్య వచ్చినా,వృద్దులు,వికలాంగులు,పెన్షన్ హోల్డర్స్, అదే విధంగా ఫైల్ కరెక్ట్ గా ఉండి ఎవరైనా లోన్ కోసం వచ్చిన వారి వారి సమస్యలు తక్షణం పరీక్షించి పంపించడం నా కర్తవ్యం నిను అలానే చేసేవాడిని అని జగన్ తెలిపారు.

# పంచాయతీ గవర్నర్స్, రూరల్ డెవలప్మెంట్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31:**
నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ మరియు పంచాయతీ రాజ్, హైదరాబాద్ వారి చేత దూర విద్యా విధానం ద్వారా పీజీ డిప్లొమా ఇన్ రూరల్ డెవలప్మెంట్, పీజీ డిప్లొమా ఇన్ ట్రైబల్ డెవలప్మెంట్ మేనేజ్మెంట్, పీజీ డిప్లొమా ఇన్ జియో- స్పెషల్ టెక్నాలజీ అప్లికేషన్ ఇన్ రూరల్ డెవలప్మెంట్ మరియు డిప్లొమా ఇన్ పంచాయతీ గవర్నర్స్ మరియు రూరల్ డెవలప్మెంట్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల అయినందున, అర్హులు మరియు ఆసక్తిగల గిరిజన యువత దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ కోర్సులకు డిగ్రీ చదువుకున్న వారు జూన్ 15వ తేదీ లోగా ఎన్ ఐ ఆర్ డి వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని, కోర్సు కాల వ్యవధి 18 నెలలు ఉండగా గిరిజన అభ్యర్థులు దరఖాస్తు ఫీజు 300/- రూపాయలు చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలుపుతూ మిగతా వివరాలకు %ఘఘ.అఱతీసజూతీ. శీతీస్త్ర.ఱఅ% వెబ్సైట్ను



సందర్శించగలరని ఆయన కోరారు.


# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి


తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



**సి కే న్యూస్ (సంపత్) మే 31:**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని ఎస్వీ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని
వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు, రచయితలు, మహిళా సంఘాలు,ఇలా ఎన్నో సబ్బండ వర్గాలు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర ఉందని తెలిపారు.
రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాలు వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాల్లో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన జర్నలిస్ట్ లని విషయాన్ని గత ప్రభుత్వం మర్చిపోయిందని,మరోసారి గుర్తు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మర్చిపోవద్దని తెలిపారు.ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం సత్యనారాయణ, మండల కార్యదర్శి శివ, బలరాం రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య తదితరులు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# అనంతారం జిల్లాపరషత్ లో 2002-2003 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించిన విద్యార్థిని,విద్యార్థులు....



**సి కే న్యూస్ (సంపత్) మే 31:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022 -2023 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు . ముందుగా సరస్వతి చిత్రపటానికి పూలమాల లు అర్పించారు. అనంతరం చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులకు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామని అలాగే చదువుకున్న స్కూలు కూడా అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వీర రఘు, గోపీనాథ్ ,చిట్టిబాబు, రమాదేవి, రవి, కిరణ్, సంతోష్ ,శివ ,బ్రహ్మచారి, ఉప్పలయ్య, వెంకన్న, మల్లయ్య, లక్ పతి, పూర్వ విద్యార్థినియులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం నుండే విద్యార్థులలో చదువుతోపాటు సామాజిక సేవా స్ఫూర్తినీ కూడా నింపాలి.

- ఆరిఫ్ అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో టాటా లాల్ జన్మదిన వేడుకలు వృద్ధులకు బియ్యం పండ్లు పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,**బాల్యం నుండే విద్యార్థిని విద్యార్థులకు చక్కని శాస్త్రీయ దృక్పథంతో కూడిన విద్యతోపాటు కష్టంలో ఉన్న తోటి వారిని ఆదుకోవాలి అనే సామాజిక సేవా స్ఫూర్తి ని కూడా నింపాలని ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ అన్నారు, శుక్రవారం నాడు తన కుమారుడు టాటా లాల్ జన్మదిన వేడుకల సందర్భంగా అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో తన శక్తి మేరకు తన జీవిత సహచరి అనసూర్య తో కలిసి బియ్యాన్ని పండ్లను తన కుమారుడి చేతుల మీదుగా వృద్ధులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవిత చరమాంకంలో ఉన్న పండు టాకులకు కుటుంబ సభ్యులు మేమున్నామని భరోసా ఇవ్వవలసిన బాధ్యత ఉందన్నారు, కానీ దురదృష్టవశాత్తు నేటి సమాజంలో అందుకు భిన్నంగా కుటుంబ సంబంధాలు బలహీన పడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు, టాటా లాల్ కు వృద్ధులు ఆశీస్సులు అందజేయడం తో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మంగీలాల్ అనసూయ టాటా లాల్ వృద్ధాశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

# టీజేయు తుర్కపల్లి మండల అధ్యక్షునిగా షేక్ బురాన్



**సి కే న్యూస్ (సంపత్) మే 31:**యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తుర్కపల్లి(యం )మండల అధ్యక్షులుగా షేక్ బురాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శుక్రవారం జె ఎం ఫంక్షన్ హాల్ లొ జరిగిన మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా పాల్గోని వారికి నియామక పత్రాన్ని అందజెశారు.అనంతరం నూతన మండల కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వారిలో ఉపాధ్యక్షులుగా జీవికపల్లి మహేష్,ప్రధాన కార్యదర్శిగా పుట్ట ఆంజనేయులు , సహాయ కార్యదర్శిగా తునికి శ్రీనివాస్, కోశాధికారిగా అంబటి పృధ్వీరాజ్,కార్య వర్గ సభ్యులుగా పిడుగు బాబు, వంగాల ఉదయ్ కుమార్ తదితరులు ఎన్నుకున్నారు.

# రోళ్లపాడు చెరువు తూము మరమ్మత్తులకు టెండర్లు నిర్వహించిమరమ్మత్తు పనులు ప్రారంభించాలి.

- సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ )డిమాండ్.

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 31,** ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలోని సుమారు రెండు వేల ఎకరాల పంట పొలాలకు నీరు సరఫరా చేస్తున్న రోళ్లపాడు చెరువు తూములకు మరియు కుడి. ఎడమ కాలవలకు టెండర్లు నిర్వహించి పనులు ప్రారంభించాలని సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ)మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

సిపిఐ ఎంఎల్( న్యూడెమోక్రసీ) అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) సంఘాల ఆధ్వర్యంలో తూముల మరమ్మతులు చేపట్టాలని గతంలో ఆందోళనలు చేసిన నేపద్యాన 7.5 లక్షలు మంజూరయ్యాయని అవి మంజూరై వారం గడుస్తున్నప్పటికీ టెండర్లు నిర్వహించి పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.

వర్షాకాలం ప్రారంభం కావస్తుందని అడపా ..దడపా వానలకు చెరువు నిండితే నీరు మొత్తం వృధా అయ్యే పరిస్థితి ఉందని అన్నారు. కావున అధికారులు వెంటనే టెండర్లు నిర్వహించి పనులు ప్రారంభించాలని కోరారు. లేని యెడల. సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ )అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.శుక్రవారం టేకులపల్లి లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారుఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గుగులోతు రామచందర్ నాయకులు వెంకట్రామ్ ధరావత్ వెంకన్న ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయి మందిరానికి రెండు లక్షల విరాళం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),31,** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి రెండు లక్షల రూపాయలు విరాళం అందినది. భద్రాచలం వాస్తవ్యులు పద్మ క్లాత్ స్టోర్స్ గొండేల రత్నకుమారి భర్త లేటు గోండెల వెంకటేశ్వరరావు పేరు మీదుగా వారి మనుమడు, కోడలు కలిసి శ్రీ సాయిబాబా వారికి చేయించనున్న స్వర్ణ సింహాసనమునకు (బంగారు పూతతో ) రెండు లక్షల విరాళమును ఆలయ అధ్యక్షులు, కోశాధికారి తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి కుంచాల రమేష్ లకు అందజేశారు. అనంతరం దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మేమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు మందరపు నాగరాజు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న తల్లాడ ఎస్బిఐ మేనేజర్ షేక్. ఇబ్రహీం ను సన్మానించిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు



**ఖమ్మం / తల్లాడ మే 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ ఎస్బిఐ బ్రాంచ్ లో గత 22 నెలలుగా మేనేజర్ గా సేవలు కొనసాగించి మండల ప్రజల మన్ననలు పొంది బదిలీలో భాగంగా ఖమ్మం మెయిన్ బ్రాంచ్ కి వెళుతున్న ఎస్బిఐ మేనేజర్ షేక్ ఇబ్రహీమ్ గారిని సన్మానించిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బిజెపి నాయకులు ధూపాటి భద్రరాజు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లాడ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వహించన షేక్ ఇబ్రహీం గారు బ్రాంచి కస్టమర్లతో మంచిగా రిసీవింగ్ చేసుకొని బ్యాంకు లో ఉన్న కస్టమర్లకు ఇన్సూరెన్స్ లు చేపించే విధానంలో గాని,వ్యాపార సంబంధిత లోన్లు, చిరు వ్యాపారులకు మరియు మహిళా సంఘాలకు లోన్లు విషయం లోను వారికి సపోర్ట్ గా ఉంటూ ఎస్బిఐ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తూ అతి తక్కువ కాలంలోనే తల్లాడ మండల ప్రజల మన్ననలు పొందిన వ్యక్తిగా ఉన్నారు. భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి వెళ్లాలని మాజీ వైస్ చైర్మన్ ధూపాటి. భద్రరాజు కోరారు.

# ముగిసిన వేసవి బాక్సింగ్ క్రీడా శిక్షణ శిబిరం



**సి కె న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ మే 31:**ధర్మసాగర్ మండల బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ డి వై ఎస్ ఓ గుగులోత్ అశోక్ కుమార్ , జిల్లా బాక్సింగ్ ప్రెసిడెంట్ పి రవీందర్ ఆదేశాల మేరకు నెల రోజులపాటు మే 1 నుండి 31 వరకు నిర్వహించిన వేసవి ఉచిత బాక్సింగ్ శిబిరము శుక్రవారంతో ముగిసినట్లు నెల రోజులపాటు సాగిన ఈ శిక్షణలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు బాక్సింగ్ క్రీడలో మెలకువలు నేర్చుకున్నట్లు బాక్సింగ్ శిక్షకుడు మరిపెల్లి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బాక్సింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న 2023 బ్యాచ్ కి చెందిన క్రీడాకారులకు వేసవి శిక్షణ శిబిరపు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్, బాక్సింగ్ సీనియర్ క్రీడాకారుడు పోలుమారి ప్రఫుల్ల కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తి స్థాయి వైద్యులను ఏర్పాటు చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్
- గత ఆరు నెలలు గా ఒక్కరూ, ఇద్దరు వైద్యులు
- పూర్తి స్థాయిలో వైద్యం అందక ప్రయివేట్ హాస్పిటల్ ని ఆశ్రయిస్తున్న గార్ల మండల ప్రజలు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 31,**ఇల్లందు నియోజకవర్గం గార్ల మండలం లోని 30 పడకల హాస్పిటల్ లో రానున్న వర్షాకాల సీజన్ ల వ్యాధులను దృష్టి లో పెట్టుకొని పూర్తి స్థాయి వైద్యులను, సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో అనేక అందోళన లు,పోరాటాల ఫలితంగా పూర్తి స్థాయి వైద్యులను,సిబ్బందిని గత జిల్లా కలెక్టర్, వైద్య ఉన్నతాధికారులు ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ వైద్యాన్ని అందించారని కానీ డిప్యూటి షన్ పై ఇక్కడ పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులను జిల్లాలోని పలు సెంటర్ లకు బదిలీ చేయడం తో గత ఆరు నెలలు గా ఒక్కరూ, ఇద్దరు వైద్యులు,చాలి చాల ని సిబ్బందితో మండల ప్రజలకు వైద్యం అందిస్తుండటంతో ప్రజలకు ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందక ప్రయివేట్ హాస్పిటల్ వైద్యులను ఆశ్రయించి ప్రాణాలు కాపాడుకునే పరిస్థితి దాపురిస్తుందని అందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏజెన్సీ మండల మైన గార్ల లో 5 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో కార్పొరేట్ హాస్పిటల్ కంటే ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్ ను నిర్మించిన హాస్పిటల్ లో పూర్తి స్థాయి వైద్యులను ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యం అందించాలని కోరారు

## వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో విత్తనాల అవగాహన సదస్సు

**చేగుంట మే 31 ( సి.కె న్యూస్ )** చేగుంట మండలంలోని పోతాన్ శెట్టిపల్లి, చేగుంట, మక్కరాజిపేట గ్రామాలలో విత్తన కొనుగోలు లో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పోతాన్ శెట్టిపల్లి లో జరిగిన కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ గారు హాజరు అవడం జరిగింది. వారు మాట్లాడుతూ లూజుగా ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదని, రైతులు విత్తనం కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు ను తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని తెలపడం జరిగింది. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ప్యాక్ చేసిన మరియు లేబుల్ చేసిన విత్తనాలను మాత్రమే కొనగలరాని, గడువు



ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చేగుంట లో ఏ ఈ ఓ శోభారాణి, పోతాన్ శెట్టిపల్లి లో ఏ ఈ ఓ భువనేశ్వరి, మక్కరాజిపేట లో ఏ ఈ ఓ మాధవి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సేవలు ప్రశంసనీయం.





**ఖమ్మం / తల్లాడ మే 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** . తల్లాడ ఎస్బిఐ మేనేజర్ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తల్లాడ లో శుక్రవారం బదిలీపై ఖమ్మం మెయిన్ బ్రాంచ్ కి వెళ్తున్న తల్లాడ బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇబ్రహీం ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గత 22 నెలలుగా తల్లాడ బ్రాంచ్ పరిధిలో ఆయన విశిష్ట సేవలు అందించారని కొనియాడారు . తల్లాడ బ్రాంచ్ పరిధిలో 4 వేలు ఇన్సూరెన్స్ లు చేర్పించడంలో బ్యాంక్ మేనేజర్ , సిబ్బంది కృషి అమోఘమన్నారు. విధి నిర్వహణలో మేనేజర్ తల్లాడ బ్రాంచ్ కి పేరు తెచ్చే విధంగా పనిచేశారన్నారు. రైతులకు, ఎస్ హెచ్ జి గ్రూపులకు, వ్యాపారులకు సకాలంలో రుణాలు అందించి వారి మన్ననలను పొందారన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ను పూలమాలలు శాలూవాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వ్యాపారులు దారా విష్ణు మోహన్ రావు, దారా శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, వెచ్చ సుధాకర్, వైరా జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, సుధా నాగేశ్వరరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బెల్లంకొండ ఆంజనేయులు, పుల బాల వెంకటేశ్వర్లు, వేమి రెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం లో టవేరా తో కుటుంబం పరార్

- పని చేయని సీసీ కెమెరాలు సత్రం లో ఆధార్ కార్డులు లేకుండానే గది కేటాయింపు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,**సిసి కెమెరాలు పనిచేయకపోవడం వల్ల ఏం జరుగుతుందో, ఇటీవల భద్రాచలం చోటు చేసుకున్న సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన పై వివిధ వర్గాలనుండి వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలం లోని ఒక ప్రైవేట్ సత్రం కు ఈ నేల 15 వ తేదీ రాత్రి సుమారు ఆరుగురు సభ్యులున్న కుటుంబం వచ్చింది. ఆ కుటుంబం ఎక్కడినుండి వచ్చిందో తెలియదు సత్రం లో ఆధార్ కార్డులు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని, బ్యాగ్ లో ఉన్నాయని సత్రం వాళ్ళకు చెప్పినట్టు సమాచారం. అలాగే తమకు వేరే ప్రాంతానికి వెళ్లేందుకు ఒక వాహనం అద్దెకు కావాలని సత్రం వాళ్ళను కోరారు. సత్రం యజమాని ఒక టవేరా మాట్లాడి పెట్టారు. ముందుగా తాము ఆ వాహనానికి పూజలు చేయాలనీ కోరటం తో కార్ యజమాని తాళం కూడా ఇచ్చేసి వెళ్లారు. పూజలు చేసి తాళం కౌంటర్ లో ఇమ్మని వాహనం యజమాని లేదా డ్రైవర్ చెప్పాడు. తాళం కౌంటర్ లో ఇవ్వకుండా, వాహనం తో సహా తెల్లవారు జామున కారు తో సహా ఉడాయించారు. వివరాలు లేవు, ఆధార్ కార్డు లు లేవు, సీసీ కెమెరాలు పని చేయడం లేదు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం.

# ఘనంగా ఎమ్మెల్సీ తాత మధుసూధన్ జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిధిగా హాజరైన లకావత్ గిరిబాబు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,** ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూధన్ జన్మదినం సంధర్బంగా జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండా బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి తాత మధుసూదన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లకావత్ గిరిబాబు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్యా కళావతి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకటరామారావు, సేవా, మాజీ సర్పంచులు, రాములు, బొజ్జ, సేవ్య, ప్రతాప్, తిరుపతి, శేషగిరిరావు, రమేష్, రామకృష్ణ, చిన్న, ప్రకాష్, వెంకటేశ్వర్లు, మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..


# మృతుడు గుణదీఫ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,**కొత్తగూడెం : ఇరువురి మధ్య జరిగిన ఘర్షణ ఘటనలో మృతి చెందిన గుణదీఫ్ (21) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. శుక్రవారం కూలీలైన్ బస్తీలోని గుణదీఫ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ తల్లిదండులకు కడుపుకోత మిగిల్చడం బాధాకరమమని అన్నారు. గుణదీఫ్ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు, మృతుడి కుటుంబాన్ని అన్నివిధాలా అండగా ఉంటామని తెలిపారు. గుణదీఫ్ మృతిపట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపాన్ని ప్రకటించారు. జరిగిన ఘటనపై చట్టపరంగా న్యాయం జరిగేలా చొరవతీసుకోవాలని అన్నారు.

## చిన్నారి ప్రణవిత ని ఆశీర్వాదించిన మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు



**ఖమ్మం / తల్లాడ మే 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ ఓబుల సీతరామిరెడ్డి - వెంకట్రావమ్మ కుమారుడు శ్రీనివాసరెడ్డి– సింధు దంపతుల కుమార్తె చిన్నారి ప్రణవిత రెడ్డి మొదటి పుట్టినరోజు సందర్భంగా భద్ర రాజు హాజరై చిన్నారిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఓబుల సీతరామరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శీలం ముత్తారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు ఎక్కిరాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యాన్ని చాటిన అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ........

**క్వింటా బియ్యాన్ని వితరణగా అందజేత.......**

తల్లాడ మే 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....

తల్లాడ మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో మరణించిన తల్లాడ మాజీ ఎంపీపీ కాంపెల్లి రాము ఇటీవల మరణించిన సంగతి అందరికీ విధితమే..

ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న తల్లాడ మండల అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చేతనైనంత మేర సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న దృక్పథంతో తల్లాడ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ ఒక క్వింటా బియ్యాన్ని వితరనగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు అనంతరం కమిటీ అధ్యక్షులు మోదుగ ఆశీర్వాదం మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఏ కుటుంబాన్నిఅయినా ఆదుకోవడానికి మాకు చేతనయినంత మేర సహకరిస్తామని అందుకు ఎటువంటి తారతమ్యాలు లేకుండా మా కమిటీ కృత నిశ్చయముతో పనిచేస్తుందని,రానున్న రోజుల్లో మండలంలో అన్ని ప్రాంతాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షులు,మరియు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం సత్తుపల్లి ఇన్చార్జి మోదుగు ఆశీర్వాదం,మహాజన సోషలిస్ట్ పార్టీ తల్లాడ మండల కార్యవర్గ సభ్యులు గొడ్ల వెంకటరత్నం,ధర్మ సమాజ్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు మేడి బసవయ్య,హ్యూమన్ రైట్స్ జిల్లా ఇన్చార్జ్ చిన్న ఏసు,పాత్రికేయులు ప్రసాద్, నరసింహారావు,శ్రీనివాసరావు,అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# విత్తన షాపులను తనిఖీ చేసిన యాదాద్రి జిల్లా కలెక్టర్

సీకే న్యూస్ ప్రతినిధి:వ్యవసాయం చేసే రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని,విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెడంగే తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని పలు విత్తన డీలర్ల షాపులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కే అనురాధ తో కలిసి తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలలో విత్తన షాపులకు సంబంధించిన లైసెన్స్ వాటి యొక్క గడువు కాలము, స్టాక్ బోర్డ్ వివరాలు, విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీల యొక్క పత్రాలను, ఇన్వాయిస్ బిల్లులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ లను పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలను డీలర్ ను అడిగి తెలుసుకున్నారు.అలాగే రైతులకు విత్తనాలు కొన్న తర్వాత ఇచ్చే రసీదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు అధీకృత విత్తన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి చక్కటి దిగుబడి పొందాలని సూచించారు. విత్తన డీలర్లు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని అలాగే రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీలర్లు అనుమతి లేని విత్తనములు నకిలీ విత్తనములు ప్యాకింగ్ చేయకుండా లూస్ గా ఉన్న విత్తనములు రైతులకు అందుబాటులో ఉంచకూడదని తెలిపారు. అదేవిధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తన బ్యాగు మీద విత్తన తయారీ తేదీని, గడువు తేదీలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు .బీటీ టు పత్తి విత్తనాలు అన్ని రకాలు ఒకే రకమైన దిగుబడి ఇస్తాయి కాబట్టి రైతులు దయచేసి ఒకే రకం పత్తి విత్తనాలు డిమాండ్ చేయకుండా నచ్చిన విత్తనాలను తీసుకోవాల్సిందిగా సూచించారు. విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రైతు డీలర్ల సంతకంతో కూడిన రసీదును తీసుకోవాలని సూచించారు. ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా లూస్ పత్తి విత్తనాలు, ఎటువంటి ప్యాకింగ్ లేకుండా ఉండే విత్తనాలను, బీటి త్రీ పత్తి విత్తనాలు అమ్మినట్లయితే వారి దగ్గర కొనకూడదని రైతులకు తెలిపారు. ప్రభుత్వ అధికారులకు అటువంటి నకిలీ విత్తనాలపై సమాచారం ఇవ్వాలని, రైతులకు కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 7288878404 ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. రైతులు ఖాళీ విత్తన ప్యాకెట్లను కూడా వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యేంతవరకు భద్రపరచుకోవాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 240 విత్తన డీలర్లను, గోదాములను విస్తృతంగా తనిఖీ చేయుటకు వ్యవసాయ శాఖ తరఫున నాలుగు తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే ప్రతి మండలంలో మండల వ్యవసాయ అధికారి, తహసీల్దారు, పోలీస్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో మండల స్థాయి తనిఖీల బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నకిలీ విత్తనాలు రాకుండా, అలాగే డీలర్లు గాని, డిస్ట్రిబ్యూటర్లు గాని పత్తి విత్తనాలు, ఇతర విత్తనాలను గాని బ్లాక్ మార్కెట్ చేయకుండా, విత్తనాల కొరత సృష్టించకుండా తగు జాగ్రత్త తీసుకుంటున్నామని తెలిపారు. పత్తి విత్తన షాపులను పరిశీలించి రిపోర్టును అందజేయాలని తనిఖీ బృందాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజెచేశారు. అనంతరం చౌటుప్పల్ మండల కేంద్రంలోని జై కేసారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను వేగవంతముగా పూర్తి చేయాలని తెలిపారు. మూడు రోజులలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మొత్తం తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశాలు ఇచ్చారు.

–జిల్లాలో సరిపడా పత్తి విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉన్నాయి: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే అనురాధ

యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతులకు సరిపడా పత్తి విత్తనాలు, ఎరువులు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని యాదాద్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కే అనురాధ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తో కలిసి పలు విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై పీడి యాక్ట్ కేసు పెడతామని హెచ్చరించారు. రైతులు లైసెన్సులు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి అధిక దిగుబడి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయ అధికారి బి దేవ్ సింగ్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఈ ఓ, విత్తన డీలర్ దాచేపల్లి శ్రీనివాస్, ఎంఆర్ఐ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మహిళా మృతి.

- పరామర్శించిన ప్రజాప్రతినిధులు.
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్.
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు.



సి కే న్యూస్ : గూడూరు మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత వారం రోజుల క్రితం తీవ్ర ఉష్ణోగ్రత వల్ల ఎండ తాకిడికి గురై వడదెబ్బతో మహిళ ఆసుపత్రిలో మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. జన్ను ఎల్లమ్మ (60) అనే మహిళ కూలి పనికి వెళ్తూ జీవనం కొనసాగించేది. గత మూడు సంవత్సరాల క్రితం భర్తతో కలిసి హైదరాబాదులో కూలి పనికి వెళ్ళినప్పుడు తన భర్త జన్ను కట్టయ్య బయటికి వెళ్లి వస్తానని హైదరాబాదులో తప్పిపోయి తన భర్త ఆచూకీ దొరకకపోవడంతో గూడూరుకు వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నది. జన్ను ఎల్లమ్మకు నలుగురు కుమారులు ఉన్నారు. ఎల్లమ్మ వారం రోజుల క్రితం తీవ్రమైన ఎండ తాకిడి గురై వడదెబ్బతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ గురువారం రాత్రి 10 గంటలకు మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. జన్ను ఎల్లమ్మ పార్థివదేహానికి గూడూరు మండల ప్రజా ప్రతినిధులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి,మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్ లు పూలమాలవేసి నివాళు లర్పించారు. అదేవిధంగా ఆ కుటుంబానికి 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎల్లమ్మ మరణ వార్తతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు.

# స్కూటీ చెట్టుకు ఢీకొని.. వ్యక్తికి తీవ్ర గాయాలు



వలిగొండ సి కే న్యూస్ :స్కూటీ చెట్టుకు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామంలో చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన సమాచారం మేరకు భువనగిరి కి చెందిన కడమంచి శ్రీశైలం తన పని నిమిత్తం టేకుల సోమారం గ్రామానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు తన స్కూటీ చెట్టుకు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ లో భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# హనుమాన్ జయంతోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్. సి కే న్యూస్ :చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 9,10,వ వార్డులో హై స్కూల్ వెనకాల మారుతి నగర్ లో ఉన్న శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి జయంతి ఉత్సవాలు ఘనంగా ఘనంగా ప్రారంభమైనాయి. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా గణపతి,పూజ నవగ్రహ పూజ,ద్వాజరోహనం, హెూమకార్యక్రమలు ఘనంగా ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు ,ఈ కార్యక్రమం లో దేవాలయ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్ చారి,కోశాధికారి పోలోజు శ్రీనివాస్ చారి,



ఉపాధ్యక్షులు అన్నమోని చెంద్రయ్య ,నాయకులు,దేపరాజు, అనేమోని రాజేష్, వక్కంటి రాజచేంద్ర,గోషిక సంతోష్ ,సభ్యులు ఎన్నం బాలరాజు, దోర్నాల పద్మారుషి, సుంకి రవి, కర్నాటి జనార్దన్, గుర్రం బాలరాజు,కలకుంట్ల శివ,రుద్ర యాదగిరి, విశ్వనాధుల శంకరచారి,ఎక్కలదేవి శివకుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి: ఎస్సై డి. మహేందర్ లాల్

సి కే న్యూస్ :వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి –నల్గొండ రహదారిపై సిపి తరుణ్ జోషి ఆదేశాల మేరకు వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా సరైన పత్రాలు లేని వాహనాలకు తగిన జరిమానా విధించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే నేరమని అంతేకాక మైనర్లకు వాహనాన్ని ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని వాహనదారులకు ఆయన సూచించారు




ఈ కార్యక్రమంలో వలిగొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పోతులూరి వీర బ్రహ్మంగారి నాటకమును వీక్షించిన శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.



శ్రీరంగాపూర్ సి కే న్యూస్ :శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నిన్న రాత్రి మొదటి రోజు శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారి నాటకలి ప్రదర్శన ప్రారంభం జరిగింది. అట్టి ప్రదర్శనను వీక్షించిన మండల కాంగ్రెస్ నాయకులు.

ఇట్టి పోతులూరి వీర బ్రహ్మం గారి నాటక ప్రదర్శన ను బీరం రాజశేఖర్ రెడ్డి మరియు పంతులు ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అందరు పాత్ర దారులు చాలా చక్కటి ప్రదర్శన ఇచ్చారు అని, అక్కడకి చేరుకున్న మాకు మరియు ప్రజలకు ఎంతో నయనానందం కలిగించారని,బ్రహ్మం గారి నాటకంను చూడటానికి లిచుట్టూ ముట్టు గ్రామాల ప్రజలు తండపతండాలుగా తరలివచ్చారు.ఇట్టి నాటక ప్రదర్శనకు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు ఆర్థిక సహాయం అందిచడం జరిగింది అని మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి తెలియజేసారు.

ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల ఏసీ సెల్ ఉపాధ్యక్షులు %జు% కురుమన్న గారు మండల %ాజ% సెల్ ప్రదానకార్యదర్శి %జీ% ఆశన్న గారులి వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి యువనాయకులు విజయ్ నాయకులు బుక్క ఆనంద్ గారునాయకులు చింతలయ్య

కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ

- పొగాకు వాడకం వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన ర్యాలీ
- అవగాహన ర్యాలీని ప్రారంభించిన మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి రఘునాథ్ స్వామి
- పొగాకు ఉత్పత్తులను వాడమని ప్రతిజ్ఞ చేసిన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది






సి కే న్యూస్ :2024 మే 31 రోజున ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి జెండా ఊపి ప్రారంభించారు. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ ఉప్పల్ పీహెచ్‌సీ మీదుగా ఎక్స్ రోడ్స్ వైపు సాగింది. అనంతరం డాక్టర్ టి.రఘునాథ్ స్వామి నేతృత్వంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది తమ జీవితాల్లో ఎలాంటి పొగాకు ఉత్పత్తులను వినియోగించబోమని ప్రతిజ్ఞ చేశారు. పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకుండా తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పరిచయస్తులను ప్రోత్సహిస్తామని మరియు పొగాకు ప్రభావాల నుండి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని వారు ప్రతిజ్ఞ చేశారు. ఉప్పల్ పీహెచ్‌సీలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. డాక్టర్ టి. రఘునాథ్ స్వామి మాట్లాడుతూ పొగాకు మహమ్మారి అతి పెద్దది, అయినప్పటికీ నివారించదగినది, ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తుంది, పొగాకు ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు మరియు శ్వాసకోశ వ్యాధులకు మాత్రమే కాకుండా, పొగత్రాగని వ్యక్తులకు కూడా పొగతాగే ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఆరోగ్య సంరక్షణ ప్రదాతలుగా, మేము నిష్క్రమించడానికి ప్రయత్నిస్తున్న వారికి మద్దతు ఇవ్వాలి. ముఖ్యంగా యువతలో సమాచారంతో కూడిన ఎంపికలను శక్తివంతం చేయడంలో విద్య కీలకం మరియు పొగాకు వినియోగాన్ని నియంత్రించడంలో సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (సి ఓ పి టి ఏ ) యొక్క ప్రాముఖ్యతను కూడా తెలిపారు.

ఈ కార్యకారమంలో ఉప జిల్లా వైద్యఅధికారి డా నారాయన రావు ,ప్రోగ్రామ్ అధికారులు డా సరస్వతి డా కౌశిక్, ఉప్పల్ వైద్య అధికారి సౌందర్యలత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సోదరులకు అందుబాటులో జీలుగ

సి కే న్యూస్ :జీలుగ విత్తనాలు సింగిల్ విండో కార్యాలయం (శ్రీరంగపూర్) అందుబాటులో ఉన్నాయి. కావలసిన రైతులు , పట్టాదారు పాసు పుస్తక%శీ% మరియు ఆధార్ కార్డ్ తీసుకొని కంబళాపురం రైతు వేదిక దగ్గర సంప్రదించగలరు .

గమనిక:

ఒక బ్యాగు (30 కిలోలు)– 1127 రూపాయలు.

ఒక బ్యాగు (30 కిలోలు )రెండున్నర ఎకరాలకు సరిపోతుంది

# ఎట్టకేలకు గౌరవంగా... ఉద్యోగ విరమణ చేసిన ఏబీ వెంకటేశ్వరరావు

### ఈ ఉదయమే ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఏబీవీ

### సాయంత్రానికి రిటైర్మెంట్, శుభాకాంక్షలు తెలిపిన ద్వారకా తిరుమలరావు, పట్టాభి

సుదీర్ఘ న్యాయపోరాటం చేసి ఎట్టకేలకు పోస్టింగ్ అందుకున్న ఏపీ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఈ సాయంత్రం ఉద్యోగ విరమణ చేశారు. క్యాట్ ఉత్తర్వులను సమర్థిస్తూ, ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో... ఏపీ ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్ ఇస్తుందా, లేదా? అనే ఉత్కంఠ ఈ ఉదయం వరకు కొనసాగింది. ఎందుకంటే, ఏబీ వెంకటేశ్వరావు ఇవాళ (మే 31) పదవీ విరమణ చేయాల్సి ఉంది.

అయితే, ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్ గా పోస్టింగ్ ఇవ్వడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఉదయం విజయవాడలోని ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ లో ఏబీ వెంకటేశ్వరరావు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రానికి అదే హోదాలో గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన ఏబీ వెంకటేశ్వరరావుకు ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, టీడీపీ నేత పట్టాభి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఐపీఎస్ అధికారి అయిన ఏబీ వెంకటేశ్వరరావు సీనియారిటీ పరంగా ప్రస్తుతం పోలీస్ శాఖలో డీజీ ర్యాంకులో ఉన్నారు. గతంలో ఇంటెలిజన్స్ చీఫ్ గా ఉన్న ఆయన పరికరాల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వచ్చాయి. దాంతో వైసీపీ సర్కారు ఆయనపై రెండు పర్యాయాలు



సస్పెన్షన్ విధించింది. ఈ క్రమంలో ఏబీ పట్టువిడవకుండా న్యాయపోరాటం సాగించారు. ఆయన న్యాయపోరాటం ఫలించి.. క్యాట్ ఉత్తర్వులపై తాము జోక్యం చేసుకోబోమని ఏపీ హైకోర్టు స్పష్టం చేయడంతో... ప్రభుత్వం ఆయనకు పోస్టింగ్ ఇవ్వక తప్పలేదు.

## అశ్లీల వీడియో కేసులో ప్రజ్వల్ రేవణ్ణకు 6 రోజుల సిట్ కస్టడీ

### 14 రోజుల కస్టడీని కోరిన న్యాయస్థానం

### రేపటి నుంచి ఆరు రోజుల పాటు విచారించనున్న పోలీసులు

### రేవణ్ణ ఫోన్, డేటా రికవరీ చేయనున్న పోలీసులు



అశ్లీల వీడియో కేసులో ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు కోర్టు 6 రోజుల సిట్ కస్టడీకి అప్పగించింది. 14 రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని సిట్ కోర్టును కోరింది. ఆరు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. రేపటి నుంచి ఆరు రోజులు ఆయనను సిట్ పోలీసులు విచారిస్తారు. రేవణ్ణను మిస్సింగ్ మొబైల్ ఫోన్ విషయమై ఆరా తీయనున్నారు. ఫోన్, డేటా రికవరీ చేయాల్సి ఉంది.

ప్రజ్వల్ రేవణ్ణను కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సిట్ అధికారులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. నెల రోజులకు పైగా విదేశాల్లో తలదాచుకున్న రేవణ్ణ బెంగళూరు రాగానే ఐదుగురు మహిళా పోలీసులు అతనిని అరెస్ట్ చేసి హెడ్‌మూరికట్టిలోని సిట్ కార్యాలయానికి తీసుకువచ్చారు.


## నిప్పుల కుంపటిపై ఉత్తరాది రాష్ట్రాలు... నాగపూర్ లో 56 డిగ్రీల ఉష్ణోగ్రత

### అనేక రాష్ట్రాల్లో ప్రచండ వేడిమి

### పలు రాష్ట్రాల్లో 50 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు

### ఎండలు, వడగాడ్పులతో ప్రజల ఇక్కట్లు

### నైరుతి రుతుపవనాల రాకతో వాతావరణం చల్లబడుతుందన్న నిపుణులు




ఉత్తరాది రాష్ట్రాల్లో భానుడు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. గత కొన్నిరోజులుగా ఉత్తర భారతదేశం నిప్పుల కుంపటిని తలపిస్తోంది. పలు రాష్ట్రాల్లో ఇవాళ పగటి ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ దాటాయి. మహారాష్ట్రలోని నాగపూర్ లో అత్యధికంగా 56 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అత్యధిక ఉష్ణోగ్రతలకు తోడు తీవ్రస్థాయిలో వీస్తున్న వడగాడ్పులకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇళ్ల నుంచి బయటికి రావాలంటేనే హడలిపోయే పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా గడచిన 24 గంటల్లో వడదెబ్బతో 54 మంది మృత్యువాతపడ్డారు. ఒక్క బీహార్ లోనే 14 మంది మరణించారు. వారిలో 10 మంది ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్... రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝార?ండ్ లోని కొన్ని భాగాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ పేర్కొంది. ఛత్తీస్ గఢ్, విదర్భ, హిమాచల్ ప్రదేశ్ లోనూ సూర్య ప్రతాపం కొనసాగుతోంది. నైరుతి రుతుపవనాలు విస్తరిస్తే ఈ పరిస్థితిలో మార్పు వస్తుందని, వాతావరణం చల్లబడుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

## ప్రధాని మోదీది మెడిటేషన్ కాదు.. ఎడిటేషన్: అభిషేక్ మను సింఘ్వీ

### కన్యాకుమారిలోని రాక్ మెమోరియల్ వద్ద ప్రధాని మోదీ 45 గంటల ధ్యానం

### దీనిపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ సెటైరికల్ ట్వీట్

### ఈ పోస్టను రీట్వీట్ చేస్తూ వైరల్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన 45 గంటల ధ్యానంపై కాంగ్రెస్ నేత, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ చేసిన పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కెమెరాల ముందు పబ్లిసిటీ కోసం ధ్యానం చేస్తున్నట్లు ఉందని ఆయన ట్వీట్ చేశారు. దీనికి కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌లో మోదీ చేస్తోంది 'మెడిటేషన్ కాదు.. ఎడిటేషన్' అంటూ ఓ సెటైరికల్ ఫొటోను జోడించారు. ఇది అన్నింటినీ వివరిస్తుంది! అనే క్యాప్షన్‌తో కాంగ్రెస్ నేత చేసిన ఈ పోస్టను రీట్వీట్ చేస్తూ ఆ పార్టీ శ్రేణులు వైరల్ చేస్తున్నాయి. కాగా, ప్రస్తుతం కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్యానం కొనసాగుతోంది. స్వామి వివేకానంద ధ్యానం చేసిన వివేకానంద రాక్ మెమోరియల్‌లో మోదీ మెడిటేషన్ కొనసాగిస్తున్నారు. గురువారం సాయంత్రం ధ్యాన ముద్రలోకి వెళ్లిన ఆయన.. శనివారం మధ్యాహ్నం వరకు అంటే దాదాపు 45 గంటల పాటు ఇక్కడే రేయింబవళ్లు ధ్యానం చేయనున్నారు.

## విస్తారా విమానానికి బాంబు బెదిరింపు... శ్రీనగర్ విమానాశ్రయంలో కార్యకలాపాలకు అంతరాయం

### 178 మంది ప్రయాణికులతో ఢిల్లీ నుంచి శ్రీనగర్ బయలుదేరిన విమానం

### విస్తారా విమానం గాల్లో ఉండగానే బాంబు బెదిరింపు

### విమానం ల్యాండ్ కాగానే క్షుణ్ణంగా తనిఖీ చేసిన అధికారులు

### ఎలాంటి పేలుడు పదార్థాలు లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు




విస్తారా విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. గాల్లో ఉన్న విమానానికి బాంబు బెదిరింపు రావడంతో శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కార్యకలాపాలకు స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఎయిర్ విస్తారాకు చెందిన ఓ విమానం 178 మంది ప్రయాణికులతో ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయలుదేరింది. అయితే ఆ విమానంలో బాంబు ఉందంటూ శ్రీనగర్ ఏటీసీకి సమాచారం వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విమానం సురక్షితంగా ల్యాండ్ కాగానే ప్రయాణికులను, సిబ్బందిని దించారు. ఆ తర్వాత విమానాన్ని ఖాళీ ప్రదేశానికి తరలించారు. బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఈ సమయంలో దాదాపు గంటసేపు విమానాశ్రయంలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. బెదిరింపుకు సంబంధించి విచారణ జరుపుతున్నారు.


## జూన్ 5 లోపు ఏపీలో రుతుపవనాలు ప్రవేశించే అవకాశం: ఐఎండీ

### రెండ్రోజుల ముందే కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

### రుతుపవనాల ఆగమనానికి ముందు అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయన్న ఐఎండీ

### ఏపీలో మరో రెండ్రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు తప్పవని వెల్లడి

రెండ్రోజుల ముందే కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు ముందుకు కదిలేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఏపీలో ప్రస్తుతం అత్యధిక వేడిమి నెలకొందని, రుతుపవనాల ఆగమనానికి ముందు ఉష్ణోగ్రతల్లో పెరుగుదల సహజమేనని ఐఎండీ వివరించింది. మరో రెండు మూడు రోజుల పాటు ఏపీలో అత్యధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది. జూన్ 5 లోపు రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి



రుతుపవనాలు కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లో విస్తరించాయని ఐఎండీ తాజా బులెటిన్ లో తెలిపింది.

## జర్మనీలో కత్తితో విరుచుకుపడిన ఆగంతుకుడు...

### మాన్ హీమ్ నగరంలో ఘటన

### రోడ్డుపై కనిపించినవారినల్లా పొడిచిన శరణార్థి

### చివరికి పోలీసులు కాల్పులు జరపడంతో నిలిచిన బీభత్సం

జర్మనీలోని మాన్ హీమ్ నగరంలో ఓ వ్యక్తి కత్తితో విరుచుకుపడ్డాడు. ఓ మార్కెట్ కూడలి వద్ద కనిపించిన వారినల్లా కత్తితో పొడుస్తూ బీభత్సం సృష్టించాడు. చివరికి పోలీసు కాల్పుల్లో గాయపడడంతో అతడి స్వైరవిహారానికి అడ్డుకట్ట పడింది. అతడి దాడిలో పలువురు కత్తిపోట్లకు గురయ్యారు. జర్మనీ కాలమానం ప్రకారం ఈ ఘటన ఉదయం 11.30 గంటలకు జరిగింది.

కాగా, ఈ దాడికి పాల్పడిన వ్యక్తిని ఇంకా గుర్తించాల్సి ఉంది. ఈ ఉదయం మాన్ హీమ్ నగరంలో ఇస్లామిక్ వ్యతిరేక ప్రచారకర్త మైఖేల్ స్టర్జెన్ బర్గర్ ఓ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ సదరు దుండగుడు కత్తితో అరాచకం సృష్టించినట్టు తెలుస్తోంది.

## దోషిగా తేలిన డొనాల్డ్ ట్రంప్.. కూతురు ఇవాంక ఎమోషనల్ పోస్ట్!

### పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు డబ్బులు ఇచ్చిన కేసులో దోషిగా తేలిన ట్రంప్

### 34 అంశాల్లో ఆయనను దోషిగా నిర్ధారించిన మన్‌హట్టన్ కోర్టు

### తండ్రితో ఉన్న చిన్ననాటి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన ఇవాంక

### ఆ ఫొటోకు 'లవ్ యూ డాడ్' అంటూ హార్ట్ ఎమోజీతో కూడిన క్యాప్షన్

పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌తో అక్రమ సంబంధం ఉదంతంలో హష్ మనీ కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దోషిగా తేలిన విషయం తెలిసిందే. స్టార్మీ డేనియల్‌కు డబ్బులు ఇచ్చిన కేసులో మన్‌హట్టన్ కోర్టు జ్యూరీ ఆయనను దోషిగా తేల్చింది. 34 అంశాల్లో ఆయనను దోషిగా నిర్ధారించింది. మాజీ అటార్నీ మైఖేల్ కోహెన్ ద్వారా ట్రంప్ పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు డబ్బులు చెల్లించారు.

అయితే, ఈ విషయాన్ని కప్పిపుచ్చేందుకు ట్రంప్ తన వ్యాపార ఖాతాలను తారుమారు చేశారు. ఈ కేసులో కొన్ని రోజుల నుంచి కోర్టులో విచారణ జరిగింది. చివరికి న్యాయస్థానం మాజీ అధ్యక్షుడిని దోషిగా తేల్చింది. దోషిగా తేలిన ట్రంప్‌కు జులై 11వ తేదీన మన్‌హట్టన్ కోర్టు శిక్షను ఖరారు చేయనుంది.

ఇక తన తండ్రి దోషిగా తేలడంతో కుమార్తె ఇవాంక ట్రంప్ ఎమోషనల్ పోస్ట్ చేశారు. ఈ మేరకు తన తండ్రితో ఉన్న చిన్ననాటి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఆ ఫొటోకు 'లవ్ యూ డాడ్' అంటూ హార్ట్ ఎమోజీతో కూడిన క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఇక ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇవాంక వైట్‌హౌస్‌లో ఆయనకు అడ్వైజర్‌గా సేవలు అందించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత గత ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోవడంతో ఆమె తన తండ్రి వ్యవహారాలపై ఎక్కడా మాట్లాడలేదు. సోషల్ మీడియా వేదికల్లో కూడా గత కొంతకాలంగా ఆమె చేస్తున్న పోస్టుల్లో ఎక్కువగా ఫ్యామిలీ హాలీడే వెకేషన్స్ ఫొటోలు, సెల్ఫీలు, హాలీడే సందేశాలు మాత్రమే కనిపించాయి.

**దోషిగా తేలిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ స్పందన ఇదీ..!**

శుక్రవారం మన్‌హట్టన్ కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ తప్పుపట్టారు. జ్యూరీ తీసుకున్న నిర్ణయం అవమానకరమని, నిజమైన తీర్పు నవంబర్ 5వ తేదీన జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో తెలుస్తుందని ట్రంప్ అన్నారు. ఇక ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ తరఫున ట్రంప్ పోటీ పడుతున్న విషయం తెలిసిందే.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## తెలుగు సాహితికి కన్నడ కస్తూరి

మే 12 ఆదివారం ఒక సాహిత్యసభలో పాల్గొన డానికి హైదరాబాద్ వచ్చిన ప్రముఖ కన్నడ కవి, అనువాదకుడు లక్కూర్ సి. ఆనంద్ వారం తిరిగీ తిరక్కముందే మే 20 ఉదయం అకస్మికంగా మృతి చెందాడన్న వార్త, అటు కన్నడ సాహిత్య ప్రపంచంతో పాటు తెలుగు సాహిత్యప్రపంచాన్ని నివ్వెరపరిచింది. బంగారు గనులకు ప్రసిద్ధి చెందిన కర్నాటకలోని కోలార్ జిల్లా లక్కూర్ గ్రామంలో ఆనంద్ 44 సంవత్సరాల క్రితం జన్మించాడు. తల్లిదండ్రులు మునియమ్మ, చిన్నమ్మ. లక్కూర్‌లోనే ప్రాథమిక మాధ్యమిక విద్య అభ్యసించిన ఆనంద్ బెంగుళూరులో కన్నడ సాహిత్యంలో ఎం.ఎ. చేశాడు. అయితే ఆనంద్ మాతృభాష తెలుగు కావడం విశేషం. ఆనంద్ పదిహేనవ ఏట నుండే సాహిత్య రచనపై దృష్టిపెట్టాడు. కవిగా రచయితగా నిలదొక్కు కుంటున్న క్రమంలో తన ఇంటి పేరు వదిలేసి పుట్టిన ఊరు లక్కూరును పేరుకు ముందు చేర్చుకొని లక్కూర్ ఆనంద్‌గా ప్రాచుర్యం పొందాడు. బెంగలూరులోని కెంగేరి శేషాద్రిపురం కాలేజీలో కన్నడ అధ్యాప కుడిగా పనిచేసిన ఆనంద్, ఆ తర్వాత గుల్బర్గాలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కన్నడ సాహిత్యంలో డాక్టరేట్ చేయడం కోసం పరిశోధక విద్యార్థిగా చేరాడు.

లక్కూర్ ఆనంద్ కన్నడ భాషలో అయిదు స్వీయ కవితా సంపుటులను వెలువరించాడు – ఆనంద్ కవితా సంపుటి ఊరిన ఏకాంత దీప (ఊరి ఏకాంత దీపం) కవితా సంపుటికి 2013లో సాహిత్య అకాడెమీ యువ పురస్కారం లభించింది. మాతంగి సంస్కృతి మీద పరిశోధన చేసి విమర్శ గ్రంథాన్ని వెలువరించాడు. కన్నడంలో బదలాయిసి, ఊరిద ఊరిగె, ఇప్పత్తర కల్లిన మేలె, బటవాడ యాగద రశీతి, ఇతి నిన్న విధేయను వంటి కవితాసంపుటాలు వెలువరించాడు. బెంగుళూరు సాహిత్య సభలకు వచ్చే తెలుగు కవులను, రచయితలను కలిసి సాహిత్యాన్ని కలబోసు కుని ఆనంద్, దాదాపు అరవై శాతం తెలుగు కవులు, రచయితలు అందరితోనూ ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు పెట్టుకున్నాడు. తన చేతికి అందివచ్చిన తెలుగు సాహి త్యాన్ని గొప్ప ఆరాధనాభావంతో చదువుకున్నాడు. దొరకని పుస్తకాలను ఆయా రచయితలకు, కవులకు ఒకటికి పదిసార్లు ఫోన్లు చేసి మరీ తెప్పించుకునేవాడు – వాటిలో నచ్చిన రచనలను అనువాదానికి పూనుకునే వాడు – మనుషుల్లోకి చొరబడి నలుగురినీ కలుపుకుని పోయే తత్త్వం ఉన్న ఆనంద్ కన్నడ రాష్ట్రంలో కవులు రచయితలకు తలలో నాలుకలా వున్నాడు. కన్నడ సాహిత్య పరిషత్తు వంటి అనేక సాహిత్య సంస్థలతో సన్నిహితంగా మెలిగి తెలుగు నుండి కన్నడంలోకి అనువదించిన అధిక గ్రంథాలు ముద్రణ పొందడానికి కారకుడయ్యాడు. తెలుగు సాహిత్యాన్ని అధ్యయనంచేసే క్రమంలో ఇతర కవులు, ప్రక్రియలతో పాటు తాను పుట్టిన కుదురు దళిత సాహిత్యంపైనా విశేష శ్రద్ధపెట్టాడు. దళిత కవులు మద్దూరి నగేష్ బాబు, పైడి తెరేష్ బాబు, ఎండ్లూరి సుధాకర్, కలేకూరి ప్రసాద్, గోరటి వెంకన్న, శిఖామణి, కత్తి పద్మారావు, జి.వి.రత్నాకర్ వంటి వారి రచనలను గొప్ప పూనికతో అనువాదాలు చేశాడు. చేరా 'స్మృతికిణాంకం', రాణి శివశంకర శర్మ 'లాస్ట్ బ్రాహ్మిణ్', నగ్నముని 'ఆకాశదేవర'... ఇంకా మధురాంతకం నరేంద్ర, జూపాక సుభద్ర, గోపిని కరుణాకర్, ఎండ్లూరి మానస, చిలుకూరి దేవపుత్ర, బండి నారాయణస్వామి... ఇలా తెలుగు సాహిత్యాన్ని ఆనంద్ తడమని తావులు లేవు. ఇలా సుమారు తెలుగు నుండి కన్నడంలోకి యాభై పై చిలుకు గ్రంథాలను ఆనంద్ అనువదించాడు. అయితే వీటిలో గ్రంథ రూపం పొంది బయటకువచ్చినవి కొన్నే. చాలా గ్రంథాలు ముద్రణకు సిద్ధం చేసి ఉన్నాయి. వీటిని ఆనంద్ మిత్రులు, కన్నడ సాహిత్య సంస్థలు పూనుకొని గ్రంథరూపం తెచ్చిన ప్పుడే ఆనంద్ చేసిన కృషి ఫలించినట్టు.

తెలుగు సాహిత్యాన్ని కన్నడంలోకి అనువ దించిన వారిలో ఆర్వీఎస్. సుందరం, స. రఘు నాథ్, చిదానందశాలై, వెంకటాపు సత్యం, ఆర్.రత్నయ్య, రోహిణీ సత్య, వీరభద్ర గౌడ వంటి వారి సరసన లక్కూర్ ఆనంద్ స్థానం సంపాదించుకోవడం ముదావ హమే అయినా దండ తెగిపోయినట్టు నడివయసులోనే జీవనజవనాశ్వం మీద నుండి ఆనంద్ నిట్టనిలువునా కూలిపోవడం గొప్ప సాహిత్య విషాదం. ఆనంద్ తెలుగు కవులతో ఎంతగా మమేకం అయ్యాడో ఆయన చనిపోయిన రోజున పత్తిపాక మోహన్ ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్ట్‌కు వచ్చిన స్పందనలే సాక్ష్యం. అందులో నూటికి ఎనభై స్పందనల్లో – నిన్న, మొన్న నాతో మాట్లాడాడని, పుస్తకాలు పంపమన్నాడని, కాపీరైటు యివ్వమన్నాడని, త్వరలో కలుద్దాం అన్నాడని... ఇదే సారాంశం! ఆశారాజు అయితే కెనడా నుండి, 'ఎప్పుడూ ఫోన్ చేసి, నాకు విసుగు పుట్టేదాకా ప్రేమించివాడు' అని రాసాడు. ఇక తెలుగు కవులు, రచయితలకు ఫోన్ చేసి విసుగు పుట్టించడానికి ఇపుడు లక్కూర్ ఆనంద్ మన మధ్య లేడు. తెలుగు సాహిత్యానికి కన్నడ కస్తూరి అలిమిన అతని అనువాదాలు మాత్రమే వున్నాయి.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40–50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

**బవెల్ కేన్సర్**

దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా పలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.



పింక్‌లో పూజా హెగ్డే నుండి అద్భుతమైన ప్రదర్శన

# శ్రీలీల.. మాస్ రూట్లో ఇలా చేస్తే బెటర్?




'పెళ్లి సంద%ణ%' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి హీరోయిన్ చేసిన శ్రీలీల మొదటి సినిమాతోనే అందం అభినయంతో పాటు అదిరిపోయే డాన్సులతో కుర్రకారును ఆకట్టుకుంది. ఆ తర్వాత రవితేజ సరసన 'ధమాకా' సినిమాతో లేటెస్ట్ సెన్సేషన్ గా మారింది. ధమాకా బ్లాక్ బస్టర్ అవడంతో ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి. యంగ్ హీరోలతో పాటు స్టార్ హీరోల సరసన ఛాన్స్ అందుకుంది శ్రీలీల. అలా గత ఏడాది ఏకంగా అరడజనుకి పైగా సినిమాలు చేసింది. కానీ వాటిలో ఎక్కువ శాతం అపజయాలు అందుకోవడం, ఆమె నటించిన సినిమాల్లో అన్ని ఒకే తరహా పాత్రలు చేయడం, ఆడియన్స్ కి విసుగు తెప్పించింది. దానికి తోడు ఏ ఈవెంట్ లో చూసిన ఆమేనే కనిపించడంతో సినీ జనాలకు బోర్ కొట్టేసింది. కానీ ఏ మాటకు ఆ మాట కమర్షియల్ సినిమాలకు శ్రీ లీల పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటివరకు శ్రీ లీల స్క్రిప్ట్ సెలక్షన్ లో తప్పు చేస్తుందని ఆమెను కొంతమంది విమర్శించారు. అందులో వాస్తవం ఉంది.

ఎందుకంటే రీసెంట్ టైమ్స్ లో శ్రీలీలా నటించిన సినిమాల్లో ఆమెకి స్ట్రాంగ్ క్యారెక్టరైజేషన్ లేదు. కానీ కమర్షియల్ సినిమాలకు ఎప్పటికీ ప్లస్ గా మారే మాస్ సాంగ్స్, డాన్సులు చేయడంలో ఆమెను చూసి హీరోలు కూడా స్వయంగా ఇంట్రెస్ట్ చూపించడంతో ఆమె ప్రజెన్స్ మాస్ సినిమాలకు పెద్ద ప్లస్ పాయింట్ గా మారింది. అలా చూసుకుంటే ధమాకా సినిమా విజయానికి పాటలు, డాన్సులు ప్రధాన కారణం. ఆ తర్వాత 'స్కంద' లో కూడా మాస్ సాంగ్స్ ఆడియన్స్ ని బాగానే ఆకట్టుకున్నాయి. ఆదికేశవ, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ వంటి సినిమాల్లో మాస్ డాన్స్ నెంబర్స్ ఉన్నప్పటికీ అవి పెద్దగా ప్రభావం చూపలేదు. ఎందుకంటే సినిమా కంటెంట్ రొటీన్ అయిపోవడంతో పాటలు కూడా కాపాడలేకపోయాయి. ఇక ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'గుంటూరు కారం' సినిమాలో కుర్చీ మడతపెట్టి మాస్ నంబర్ పెద్ద సెన్సేషన్ అయిందో తెలిసిందే. ఈ పాటలో మహేష్ బాబు, శ్రీలీలా డాన్సులు ఆడియన్స్ ని థియేటర్స్ కి రప్పించాయి. దీంతో బాక్స్ ఆఫీస్ వద్ద ఈ సినిమా భారీ కలెక్షన్స్ అందుకుంది. డాన్స్ మాత్రమే కాదు భగవంత్ కేసరి సినిమాలో శ్రీలీల తన బెస్ట్ పెర్ఫార్మన్స్ తో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసింది. కాబట్టి ఇక్కడ శ్రీ లీల చేయాల్సింది ఏంటంటే, ఇకనుంచి అయినా స్ట్రాంగ్ క్యారెక్టర్స్ ఉన్న స్క్రిప్ట్ ఎంచుకోవాలి. మంచి స్క్రిప్ట్ ఉండి అందులో శ్రీలీల మాస్ డాన్సులు ఉంటే మినిమం ఆ సినిమా కమర్షియల్ గా సక్సెస్ అవుతుందనే మాట వినిపిస్తోంది.



ఎరుపు రంగు చీరలో మర్నా ఆకట్టుకునే లుక్స్

# విశ్వక్ అసలు పేరు ఇది కాదంట!



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న యంగ్ హీరోలందరిలో కొందరు నటులు మాత్రమే స్పెషల్ ఇమేజ్‌తో సత్తా చాటుతున్నారు. అలాంటి వారిలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ముందు వరుసలో ఉంటారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి తనదైన విభిన్నమైన సినిమాలతో సందడి చేస్తున్నారు. గతేడాది దాస్ కా ధమ్కీ తో హిట్‌ను అందుకున్నారు. ఈ ఉత్సాహంతోనే ఇప్పుడు వరుస చిత్రాలు చేస్తున్నారు. చాలా రోజుల క్రితమే మొదలుపెట్టిన గామి సినిమాను రేసులోకి తీసుకువచ్చారు విశ్వక్. మార్చి 8న తేదీన థియేటర్లలో సందడి చేయనున్నారు. ఈ మూవీతో పాటు ఆయన నటిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరికి కూడా రిలీజ్ కు సిద్ధంగా ఉంది. వచ్చే నెలలో సోలోగా ఈ సినిమా రిలీజ్ కానుంది. అయితే ఇటీవలే ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన విశ్వక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత తన పేరును మార్చుకున్నట్లు ఆ ఇంటర్వ్యూలో చెప్పారు విశ్వక్. "నా అసలు పేరు దినేష్ నాయుడు. సినిమాల్లోకి వచ్చాక నాకేం కలిసి రావట్లేదు. అప్పటికే హీరోగా నటించిన వెళ్ళిపోమాకే సినిమా తెరకెక్కి ఏడాదిపైనే అయ్యింది. కానీ రిలీజ్ అవ్వట్లేదు. ఆడిషన్స్ ఇస్తున్నా ఏ మూవీ కి కూడా సెలెక్ట్ అవ్వట్లేదు. ఆ సమయంలో మా నాన్న నా పేరు దినేష్ నాయుడు నుంచి విశ్వక్ సేన్ అని మార్చారు" అని చెప్పారు. పేరు మార్చుకున్న రెండు వారాలకే ఆ ఎఫెక్ట్ కనపడిందని తెలిపారు విశ్వక్ సేన్. "అప్పటి వరకు కూడా ఆగిపోయి ఉన్న వెళ్ళిపోమాకే సినిమా రిలీజ్ అయింది. ఈ నగరానికి ఏమైంది సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. ఫలక్ నామా దాస్ ప్రీ ప్రొడక్షన్ కూడా అదే టైంలో మొదలుపెట్టాం. అయితే జాతకాలు, ఆస్ట్రాలజీని నేను నమ్మను. కానీ వాటికి రెస్పెక్ట్ మాత్రం తప్పకుండా ఇస్తాను" అని తెలిపారు. త్వరలో విడుదల కానున్న విశ్వక్?సేన్ గామి సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. సుమారు నాలుగేళ్లుగా ఈ చిత్రం రూపొందుతోంది. విద్యాధర్ కటిగ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అఘోరగా డిఫరెంట్ గెటప్? లో విశ్వక్ నటించారు. ఈ మూవీ ట్రైలర్ ఫిబ్రవరి 29న రానుంది. ఈ గామి సినిమా మార్చి 8వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది. మరి విశ్వక్ ఈ సినిమా ద్వారా జోష్ చూపిస్తారో లేదో చూడాలి.